## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల

# కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక -అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక -జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 05 :
మార్చి 6వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య క్రమాన్ని పక డ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.

మిగతా 3లో...









**- కొత్త పింఛన్లకు మోక్షమెప్పుడో...? - చేయూత పథకం కింద పెంచుతామని మంత్రి హామీ**

మెదక్, మార్చి 5 : రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే చేయూత పథకం కింద పింఛన్లను పెంచబోతున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరు నెలల క్రితం ప్రకటించారు. ఈ మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖలపై మంత్రి నిర్వహించిన సమీక్షలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్ల జారీకి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. అయితే ఆరు నెలల గడుస్తున్నా కొత్త పింఛన్లు మంజూరు కాకపోవడంతో ఎప్పుడెప్పుడు అందజేస్తారోనని లబ్ధిదారులు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత వివిధ రకాల పథకాల కోసం స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగానే పింఛన్‌దారుల నివేదికను అధికారులు ప్రభుత్వానికి అందజేశారు. ఆయా దరఖాస్తులతోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న పింఛన్ లిస్టు కూడా పరిగణలోనికి తీసుకోవడం ద్వారా అర్హుల జాబితా తయారు చేయాలనే ఆదేశాలు వెలువడ్డాయి. రాష్ట్రంలో ప్రస్తుతం చేనేత, ఫైలేరియా రోగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు,

మిగతా 9లో...

## బిల్లులు చెల్లించడంలో

# ఈజీఎస్ అధికారుల నిర్లక్ష్యం

**- షెడ్డు నిర్మించి ఏడాది గడుస్తున్న చెల్లించని బిల్లు - పొంతనలేని సమాధానం ఇస్తున్న టీఏ**



అల్లాదుర్గం మార్చి 05 (ప్రజాజ్యోతి):
అల్లాదుర్గం.. ఉపాధిహామీలో నిర్మించుకున్న పశువుల షెడ్లకు బిల్లులు ఇవ్వకుండా ఈజీఎస్ టిఏ సంబంధిత అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు. అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ గ్రామ పంచాయతీకి చెందిన ముక్కెర శ్రీనివాసరెడ్డి తో పాటు ముక్కెర నర్సారెడ్డి, ముక్కెర పద్మ, ముక్కెర నారాయణ రెడ్డి ,తదితర రైతులకు ఉపాధి హామీ పథకం కింద పశువుల షెడ్లు మంజూరు అయ్యాయి.

మిగతా 7లో...




## విద్యుత్ చార్జీలు తగ్గించుకోవాలి

7 లో..

ప్రచార వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**అందోలు, మార్చి05, (ప్రజా జ్యోతి):** సిహెచ్ కృప కుమార్ కు గురువారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేసారు. అందోల్ నియోజకవర్గ పరిధిలోని దేవునూర్ గ్రామానికి చెందిన కృప కుమార్ కు 17వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జిల్లా అధ్యక్షురాలు గోదావరి తో కలిసి అంజిరెడ్డి జిల్లా కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ అనేది రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదుకునేందుకు ఏర్పాటు చేయబడిందని, పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరూ ఈ సహకారం పొందేందుకు అర్హులే అన్నారు. మెడికల్ ఎమర్జెన్సీలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులను తగ్గించుకునేందుకు పేదలు తప్పకుండా సీఎం సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తిరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

# రాయికోడ్ మండలంలో రైతులకు శిక్షణ కార్యక్రమం




**రాయికోడ్ మార్చి 05 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలో గల షాపూర్ రైతు వేదిక కార్యాలయంలో మార్కెట్ ఆధారిత విస్తరణ సేవలు మరియు భూసార పరీక్ష ఫలితాల సిఫారసుల ఆధారంగా ఎరువుల వాడకం ( ఆర్ పి ఎల్) శిక్షణ కార్యక్రమం అలాగే పెరటి తోటల పెంపకంపై సామర్థ్య వికాస కార్యక్రమం రైతులకు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించి రైతులకు పలు ముఖ్యమైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన శాస్త్రవేత్తలు రైతులు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సమతుల్యంగా ఎరువులు వాడితే మంచి దిగుబడి పొందవచ్చని తెలిపారు.మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల సాగుపై రైతులు దృష్టి సారిస్తే లాభదాయకంగా వ్యవసాయం చేయవచ్చని చెప్పారు.అలాగే రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ( ఎఫ్ పి ఓ)గా ఏర్పడి తమ ఉత్పత్తులను సమిష్టిగా మార్కెటింగ్ చేసుకుంటే మంచి ధర లభించే అవకాశం ఉంటుందని వివరించారు.నాణ్యమైన విత్తనాలను ఉపయోగించడం మరియు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఎస్ బసంత్పూర్ శాస్త్రవేత్త విజయలక్ష్మి, కెవికె సేద్య విభాగం ఎస్ఎంఎస్ రమేష్, మండల వ్యవసాయ అధికారి సారిక, వ్యవసాయ విస్తారణ అధికారి దీపిక, ఆత్మ సిబ్బంది రమేష్ మరియు పలు రైతులు పాల్గొన్నారు.

# అన్నదాతకు 'వానర' కష్టం.. పంటను పీకేస్తూ బీభత్సం

**- కర్రల పహారాతో రైతు ఆవేదన**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** రైతులకు ప్రకృతి వైపరీత్యాలే కాకుండా, వానరాల బెడద కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. గురువారం నర్సాపూర్-వెల్దుర్తి ప్రధాన రహదారి పక్కన సుమారు 3.5 ఎకరాల్లో సాగు చేసిన వరి పంటపై వానరాలు దండెత్తాయి. గుంపులు గుంపులుగా వస్తున్న కోతులు చేనులోకి చొరబడి పంటను పీకేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. రైతు కష్టపడి సాగు చేసిన వరి పంట ప్రస్తుతం ఏపుగా పెరిగి దశలో ఉంది. ఈ తరుణంలో వానరాలు పొలాల్లో కలియ తిరుగుతూ మొక్కలను నాశనం చేస్తుండటంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ఒకవైపు సాగు పెట్టుబడులు పెరిగి అప్పుల ఊబిలో ఉన్న రైతులకు, ఈ వానరాలు చెలే బీభత్సం అంతా ఇంతా కాదు. **కర్రలతో కాపలా.. తప్పనితిప్పలు:**రోజురోజుకూవానరాలబెడదఎక్కువవుతుండటంత కోతులకు కాపలా కాయడమే ప్రధాన పనిగా మారింది. పంటను కాపాడుకునేందుకు కాపలాదారులు చేతిలో కర్రలు పట్టుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలాల వెంట పరుగులు తీస్తున్నారు. "ఎన్నిసార్లు తోలినా మళ్లీ వస్తున్నాయి. పంటను పీకేస్తుంటే ఏం చేయాలో పాలుపోవడం లేదని కాపలాదారులు ఆవేదన వ్యక్తం చేసాడు. అటవీ శాఖ అధికారులు, స్థానిక యంత్రాంగం స్పందించి వానరాలను అడవిలోకి తరలించేందుకు చర్యలు చేపట్టాలని రైతు విన్నవించాడు.

# ఆర్డీవోను కలిసిన రైతు రక్షణ సమితి నేత

**-జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :** నర్సాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణను తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ మిర్యాల గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయన ఆర్డీవోతో చర్చించారు. క్షేత్రస్థాయిలో సాగు భూముల వద్ద జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలు, భూ రికార్డుల సమస్యలు మరియు రైతులకు అందాల్సిన ప్రభుత్వ ఫలాల గురించి ఆయన అధికారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆర్డీవో రామకృష్ణను చంద్రశేఖర్ శాలువాతో సత్కరించారు. రైతుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని ఈ సందర్భంగా కోరారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా 'డబుల్' ఇళ్లు

**- నిరుపేదలకు అందని వైనం.. నిలయంగా మారిన నిర్మాణాలు**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** నర్సాపూర్-వెల్దుర్తి ప్రధాన రహదారి పక్కన నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలని నిర్మించిన ఈ భవనాలు.. నేటికీ లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో పాడుబడిపోతున్నాయి. తాజాగా రంగులు అద్ది పునర్నిర్మించినా, పాలకులు మారుతున్నా, పేదలకు మాత్రం ఇళ్ల యోగం పట్టడం లేదు. ఈ క్రమంలో ఈ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి. గురువారం నాడు స్థానిక డబుల్ బెడ్రూం భవనాల్లో ఓ యువకుడు, యువతి అనుమానాస్పదంగా కనిపించడం కలకలం రేపింది. వారిద్దరూ భవనం లోపలి నుంచి బయటకు వచ్చి స్కూటీపై నర్సాపూర్ చౌరస్తా వైపు వెళ్లడం స్థానికుల కంట పడింది. నిర్మానుష్యంగా ఉన్న ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని, అధికారులు స్పందించి వెంటనే ఇళ్లను పంపిణీ చేయడమే కాకుండా, అక్కడ నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

# వ్యవసాయంలో మహిళల పాత్ర కీలకమైనది

**-రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు**

**-మిద్దె తోటల పెంపకంపై వట్పల్లిలో మహిళలకు అవగాహన సదస్సు**

**అందోలు, మార్చి05 (ప్రజా జ్యోతి):** వ్యవసాయంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైందని రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు అన్నారు. అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి రైతు వేదికలో రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో వట్పల్లి గ్రామానికి చెందిన మహిళలకు కెపాసిటీ బిల్డింగ్ లో భాగంగా మిద్దె తోటల పెంపకంపై గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆత్మ కమిటీ చైర్మన్ కచర్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరటి తోటలో కూరగాయలు సాగు చేయడం వలన కూరగాయల కొనుగోలు మీద పెట్టే ఖర్చు తగ్గించుకోవడంతోపాటు కుటుంబ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ విషయంలో మహిళల పాత్ర గొప్పదని అన్నారు. అనంతరంసమావేశంలో హెచ్ ఓ మౌని రెడ్డి మాట్లాడుతూ..మిద్దె తోటల సాగులో పండించగలిగే కూరగాయల సాగులో విత్తనం పెట్టే నుండి పంట వచ్చే వరకు సాగులో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. సాగులో ట్రైకోడెర్మా, సుడోమోనాస్, పివిస్ బి వంటి జీవ ఎరువులు వాడి కూరగాయ పంటలలో పురుగుమందుల అవశేషాలు లేకుండా నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించాలని ఎట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా యూరియా బుకింగ్ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్, ఉపసర్పంచ్ అహ్మద్ హుస్సేన్, ఏపిఎం చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు దిగంబర్ రావు, నాగయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ పాటిల్, ఖాజా, సంగారెడ్డి, గ్రామ వివిఎ, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



## త్రాగునీటిని వృధా చెయ్యకుండా పొదుపుగాడుకోవాలి

**పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ శివాజీ విజ్ఞప్తి**

సదాశివపేట మార్చి 5 ప్రజాజ్యోతి: సదాశివ పేట పట్టణ ప్రజలకు తెలియచేయడం ఏమనగా ప్రస్తుత ఎండాకాలన్ని పురస్కరించుకుని త్రాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ శివాజీ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రజలు గమనించి వీలైనంతవరకు నీటిని పొదుపుగా వాడు కాలనీ వాడుకోవాలని.



లేనియెడల పుర పాలక సంఘం చట్టం2019 ప్రకారం చట్టరీత్యా చర్యల కు సంబంధితుడై పూర్తి బాధ్యత వహించవలసి ఉండును. త్రాగు నీటిని వృధా చేయు సంబంధిత గృహ యజమాని పై జరిమానాలు విధించడం జరుగుతుంది కావున వీలైనంతవరకు ఉన్న నీటినిపొదుపుగా వాడుకోవాలని పాలక సంఘం కమిషనర్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవ

**ఉత్సవాల లో పాల్గొనాలని కౌన్సిలర్లకు. వివిధ పార్టీల నాయకులకుఆహ్వానం**

**ఆలయ కమిటీ అధ్యక్షుడునాగరాజు**



**సదాశివపేట మార్చి 5 ప్రజాజ్యోతి:**

పట్టణంలోని ఆరో వార్డు శ్రీకృష్ణనగర్ కాలనీలోని శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని గురువారం నాడు ఆలయ కమిటీ అధ్యక్షుడు గురు గులనాగరాజు వారి సభ్యులు సదాశివ పేట పట్టణంలోని కౌన్సిలర్లకు. వివిధ పార్టీల నాయకులకు రాష్ట్ర గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ వార్షికోత్సవ పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో 19వ వార్డ్ కౌన్సిలర్ నాగరాజ్ గౌడ్.కౌన్సిలర్ శంకర్ గౌడ్. జి టి ఆర్ గారెల తుల్జారాం కోడూరు శరత్ చంద్ర. వాదోని చంద్రశేఖర్. భరత్ డాక్టర్ రమేష్. కృష్ణ నగర్ కాలనీ సంజీవినిపర్వత ఆంజనేయ స్వామి భజన భక్త బృందం. తదితర వివిధ పార్టీ నాయకులు . ప్రజా ప్రతినిధులకు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవ పత్రికను అందజేసి ఆహ్వానించారు..రకు ఇచ్చారురాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి రాజు నివాస గృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అంద జెసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాములు. బాలయ్య. శ్రీనివాస్. దోమల రవి. మున్నూరు రాజు. ఆటి పాముల నందు. సంగమేష్. కళ్యాణ రాజు. తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల

# కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక -అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక -జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 05 :** మార్చి 6వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య క్రమాన్ని పక డ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన... ప్రగతి ప్రణాళికలు కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, హోం, రవాణా, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు.ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించ డం, సేవలను సమర్థవంతం గా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. , మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం -- ఆరోగ్యక రమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి (అరైవ్ అలైవ్ ) కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్--సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత , రక్షణ -- డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు.మే 4 నుండి మే 9 వరకు రైతులు(వ్యవసాయం) అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వ యంతో రైతులకు సాగు సలహాలు,ఎరువులు--విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశు భ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజ నోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి--పొడి చెత్త వేరు సేకరణను సమర్థవం తంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలి టీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందిం చాలని తెలిపారు.మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ 99 రోజుల కార్యాచర ణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారు లను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి,సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహాలకు అవమానం! క్షమించరాని నేరం

**-విగ్రహాలను ధ్వంసం చేసిన వారికి కఠినంగా శిక్షించాలి**

**- సెక్యులర్ మైనార్టీ అధ్యక్షుడు ఏఆర్ మన్నాన్**

**కల్హే ర్. 5.మార్చి. ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ సెక్యులర్ మైనారిటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఏఆర్ మన్నాన్ మాట్లాడుతూ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం అందరూ కలిసికట్టుగా ఉండే వారికి ఇలాంటి చీడపురుగులతో తీవ్ర నష్టం జరుగుతుందని ఇలాంటి పనిని ఎవ్వరు చేసిన క్షమించరాని నేరమని కావున ఇలాంటి వారికి ఎటువంటి తగ్గిన శిక్షలకు అమలు చేయాలని తెలిపారు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి ని.ఇటీవల మహాత్ముడి విగ్రహాలను అవమాన పరిచే సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. మంగళవారం రాత్రి మెదక్ రాందాస్ చౌరస్తా వద్ద గాంధీ విగ్రహానికి పేడ పూయడంతో పాటు కన్ను ధ్వంసం చేశారు. అలాగే తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని తాతపాపాన్ పల్లిలో గాంధీజీ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. గతంలో మిరుదొడ్డి మండలంలోని ఓ



గ్రామంలో కూడా గాంధీ విగ్రహానికి అవమానం జరిగింది. దుండగులను కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# మన్సన్ పల్లి,ముబారక్పూర్ గ్రామాలకు బస్సు పున: ప్రారంభం

**బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్ ఉపేందర్, సర్పంచ్ రామచందర్ రెడ్డి**

**కొండాపూర్ ప్రజా జ్యోతిః** చాలా సంవత్సరాలనుండి మన్సన్ పల్లి,ముబారక్పూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సేవలు నిలిపివేశారు. దీంతో ఆయా గ్రామాల పంచాయతీ పెద్దలు, స్టూడెంట్స్ మహాలింగాపురం, శంకర్ పల్లి వెళ్లేందుకు నానా ఇబ్బందులు పడేవారు. ఈ సమస్య ను సంగారెడ్డి డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి ఆర్టీసీ బస్సు సేవలను పునః ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకున్నారు.ఉదయం 9:30 నిముషాలకు శంకర్ పల్లి నుండి మన్సన్ పల్లి,ముబారక్పూర్ వెళ్తుందని సాయంత్రం 5:30 నిముషాలకు ప్రయాణిస్తుందని డిపో మేనేజర్ తెలిపారు.కరోనాతో బస్సులు దూరమైన ప్రజా ప్రభుత్వంలో బస్సులు పునరుద్ధరించడంతో గ్రామస్థులు అనందం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ పోలీస్ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి. ఆరోగ్య శాఖ మంత్రికి కృతజ్ఞతలు

**జిల్లా రిటైర్డ్ పోలీస్ సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య.**

**సదాశివపేట మార్చి 5 ప్రజాజ్యోతి:** రిటైర్డ్ పోలీస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో గురువారం కార్యాలయంలో సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య ఏర్పాటుచేసి. ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి రేవంత్ రెడ్డి. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక దృష్టి సారించి రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్లకు. సర్వీస్ లో ఉన్న ఉద్యోగులకు హెల్త్ కార్డు విషయంలో ప్రత్యేక చొరవతీసుకొని ప్రతి హాస్పిటల్ లో ఫ్రీగా వైద్య సేవలు నిర్వహించుటకు క్యాబినెట్ ఆమోదించడం జరిగిందని. జిల్లా ఆరోగ్య శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని



ఇట్టి జీవో ఇచ్చేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మనవి చేస్తున్నాం. రిటైర్డ్ పోలీసుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం. ఆరోగ్య శాఖ మంత్రికి జిల్లా రిటైర్డ్ పోలీస్ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు విట్టల్. ప్రధాన కార్యదర్శి మహేష్. ట్రెజరర్ శ్రీనివాస్. జాన్ సెక్రెటరీ ప్రభాకర్ రావు. సభ్యులు జాంగిర్ .ఈశ్వరయ్య .షఫీ. విజయ ప్రకాష్. యాదగౌడ్. మల్లికార్జున్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించుకోవాలి

**ప్రచార వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 05 :** ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఖర్చులు తగ్గించుకో వాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో పియం సూర్యఘర్ ప్రచార వాహనాన్ని జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .ఈ వాహనం మెదక్ జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలు పర్యటించి పథకం గురించి అవగాహన కల్పించి పథకం యొక్క ప్రయోజనాలను






ఎలా పెంపొందించాలో మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ ఈ నారాయణ నాయక్ , డి ఈ రామస్వామి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట మైనారిటీ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

**-ఎన్.శంకర్,-మండల విద్యాధికారి,**





**సదాశివపేట మార్చి 5 ప్రజాజ్యోతి:**గురువారం రోజున సదాశివపేట పట్టణంలో మైనారిటీ గురుకుల పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించారని, కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ కి సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించడం ఎంతో ఆనంద దాయకమని, విద్యార్థులలో సైన్స్ పై జిజ్ఞాసను పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ లు ఉపయోగపడతాయని పేర్కన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ మోసిన్ మాట్లాడు విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందిచుకొవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వక్త రఫీక్ కూర్ రహమాన్,ఎంఆర్సిస్టాప్ అక్బర్, టీచర్స్,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# రక్షణగా నిలుస్తూ.. క్రమశిక్షణ నేర్పుతూ

**- ఆదర్శంగా నిలిచిన వాలంటీర్ రమాదేవి**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** ఆమె వృత్తిరీత్యా వాలంటీర్.. కానీ ప్రవృత్తిలో మానవత్వం, బాధ్యత మెండు. రేపటి పౌరులైన విద్యార్థుల భద్రత తన కనీస ధర్మమని నిరూపిస్తున్నారు నర్సాపూర్ మండలం లింగపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల వాలంటీర్ రమాదేవి. నిత్యం రద్దీగా ఉండే నర్సాపూర్ ప్రధాన రహదారి గుండా పాఠశాల విద్యార్థులు రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. గురువారం సాయంత్రం వేళ బడి గంట మోగగానే విద్యార్థులు ఉత్సాహంగా రోడ్డుపైకి పరుగులు తీయకుండా ప్రతిరోజు రమాదేవి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యార్థులందరినీ క్రమ పద్ధతిలో ఒకరి వెనుక ఒకరిని నిలబెట్టి, రహదారికి ఇరువైపులా వాహనాల రాకపోకలను గమనిస్తూ నెమ్మదిగా రోడ్డు దాటిస్తున్నారు. అలాగే ప్రయాణ సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. చిన్నారుల ప్రాణాలకు రక్షణగా నిలుస్తూ, వారిని క్షేమంగా ఇళ్లకు చేర్చుతున్న వాలంటీర్ రమాదేవి చొరవను చూసి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# ఉపాధి హామీ కూలీలకు శుభవార్త

## కష్టాలకు చెక్ పడినట్లే





కల్హేర్. 5.మార్చి. ప్రజా జ్యోతి: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ కింద పనిచేసే కూలీలకు ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా హాజరు నమోదు విషయంలో నెట్‌వర్క్ సమస్యలు, మొబైల్ యాప్ పనితీరు వల్ల కూలీలు నష్టపోకుండా నిబంధనలను సులువు చేస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ డి.దివ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుల కారణంగా ఉపాధి పనికి వెళ్లే కూలీలకు ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి. చాలాచోట్ల సిగ్నల్ లేకపోవడం వల్ల కూలీల హాజరు నమోదు కావడం లేదు. ఇకపై 'నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్' (నమ్మ్) యాప్‌లో ఆఫ్‌లైన్ మోడ్‌లో హాజరు తీసుకోవచ్చు. పని ప్రదేశంలో ఫొటోలు, వివరాలు రికార్డ్ చేసి, నెట్‌వర్క్ ఉన్న ప్రాంతానికి వచ్చాక రెండు రోజుల్లోపు (టీ ౦2) వాటిని అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించారు. దీనివల్ల మారుమూల ప్రాంతాల్లో పని చేసే వారికి నెట్ వర్క్ సమస్య అనేదే ఉండదు.దీని ద్వారా.. ఫీల్డ్ అసిస్టెంట్లు లేదా మేట్‌ల మొబైల్ ఫోన్లు పనిచేయకపోయినా ఆందోళన చెందాల్సిన పనిలేదు. సంబంధిత ప్రోగ్రామ్ ఆఫీసర్ అనుమతితో మరో ఫోన్ ద్వారా 'జన్-మన్ రేగా' యాప్‌ను ఉపయోగించి హాజరు వేయవచ్చు. కేవలం ఫోన్ పాడైందనే కారణంతో కూలీల పని దినాలు వృధా కాకుండా ఈ నిబంధన ఉపయోగపడుతుంది.ఇప్పటివరకు హాజరు నమోదు సమయంలో 'ఫేస్ అథెంటికేషన్' కోసం కను రెప్పలను పైకి కిందకు కదిలించడం అనేది తప్పనిసరిగా ఉండేది. దీనివల్ల దృష్టి లోపం ఉన్న కూలీల హాజరు నమోదు కాక ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు డిజబిలిటీ సర్టిఫికెట్ ఉన్న అంధులకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. వారు సాధారణ ఫొటోతోనే హాజరు నమోదు చేసుకోవచ్చు.టెక్నికల్ కారణాలతో ఈ-కేవైసీ పూర్తికాని అర్హులైన కూలీలకు పని కల్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అధికారుల ధృవీకరణ ఉంటే ఫేస్ అథెంటికేషన్ లేకుండానే వారిని పనిలోకి తీసుకోవచ్చు. అయితే, పెండింగ్‌లో ఉన్న హాజరు వివరాలను 15 రోజుల్లోపు పరిష్కరించాలని.. లేదంటే ఆ డేటా శాశ్వతంగా తొలగిపోతుందని అధికారులు హెచ్చరించారు. ఈ మార్పు వల్ల లక్షలాది మంది గ్రామీణ కూలీలకు ఆర్థిక భద్రత చేకూరనుంది.. కావున ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలి తమ దగ్గరలో ని సమీప ఫీల్ అసిస్టెంట్లను కలిసి మరియు ఎంపీడీవోల ద్వారా జరుగుతున్న అంతర్యాయాన్ని సవరించుకోగలరని తెలుపుచున్నారు.

## మైనార్టీ మంత్రి అజహరుద్దీన్ ను కలిసిన ఎంపీ సురేష్ షెట్కార్



కల్హేర్. 5.మార్చి. టప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడైన సురేష్ కుమార్ షట్కర్ మర్యాదపూర్వకంగా ఈరోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ని కలవడం జరిగింది ఆయనకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ. మైనార్టీలో తరపున వారికి కావాల్సిన రంజాన్ క సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో వెంపబడిన మైనార్టీ సోదరులకు చేత ఈ ఏడవడానికి వారికి కావలసిన అవసరాల గురించి ఆరా తీయడం జరిగింది అలాగే రంజాన్ తోఫా గురించి కూడా అడిగినట్లు సమాచారం ఏదేమైనా రాష్ట్రానికి చెందిన ప్రతి మైనార్టీ సోదరునికి మంచి లబ్ది సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానని తెలిపారు.

# మనిషిలోని చైతన్యమే పరమాత్మ

**- మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి - వైభవంగా శంకరాచార్య విగ్రహావిష్కరణ**

**- 108 విగ్రహాలు ఏర్పాటు చేస్తాం ట్రస్ట్ చైర్మన్ - అల్లాడి వీరేశం ప్రకటన**



జహీరాబాద్, మార్చ్ 05(ప్రజా జ్యోతి న్యూస్): అహం బ్రహ్మాస్మి, అయమాత్మా బ్రహ్మ, తత్వ మసి, ప్రజ్ఞానం బ్రహ్మ అనే నాలుగు వేద మహావాక్యాలను ప్రపంచానికి తెలియజేసి భారతీయ సనాతన ధర్మాన్ని ప్రచారం చేసిన గొప్ప సద్గురువు ఆదిశంకరాచార్యులు అని అని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, మహామండలేశ్వర్, డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. గురువారం ఆలయ ఆవరణం లో నూతనంగా ఏర్పాటు చేసిన జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి విగ్రహావిష్కరణను మాతృశ్రీ అనసూయ మాత చేతుల మీదుగా భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. అంతకుముందు శంకరాచార్యుల విగ్రహాన్ని బర్దిపూర్ మాద వీధుల్లో ఘనంగా ఊరేగింపుగా నిర్వ హించారు. గణపతి పూజ, మహా మృత్యుం జయ యజ్ఞం, దత్త యజ్ఞం, పూర్ణాహుతి అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య భక్తుల సమక్షంలో జగద్గురు ఆది శంకరా చార్యులు విగ్రహాన్ని వైభవంగా ఆవిష్క రించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల దేవాలయ కమిటీలు సహకరిస్తే లేదా దత్తగిరి చారిటబుల్ ట్రస్టును సంప్రదిస్తే, అక్కడ శంకరాచార్యుల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తామని దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ప్రకటించారు. అల్లాడి వీరేశం భక్తి సేవలను గుర్తించి రంభాపురి జగద్గురువులు దాన విశారద అనే బిరుదులు అందించారు. అదేవిధంగా జహీరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉజ్వల రెడ్డి విగ్రహాల ఏర్పాటుకు సహకరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో తడూల్ ఆశ్రమ పీఠాధిపతి రాజేశ్వర శివాచార్య, విశ్వ మానవ ధర్మ ప్రచార పరిషిత్ సభ్యులు నీల వెంకటేశం, పునీత్ దీక్షిత్, నర్సింగ్ రావు, రాజు పాటిల్, ప్రసాద్, సాయి రెడ్డి విట్టల్ రెడ్డి, బెజగం రాజయ్య, రాజేశ్వర్ సెట్, పాల్గొన్నారు. ఉత్సవాలు వీక్షించేందుకు జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, వికారాబాద్, బీదర్, సదాశివపేట్, తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు తగు ఏర్పాటు చేశారు.

# మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి

**-కార్పొరేట్ల కోసం కాదు కార్మిక,కర్షకుల కోసం ప్రభుత్వం పని చేయాలి**


**- సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి- వి ప్రవీణ్ కుమార్**



సదాశివపేట మార్చి 5 ప్రజాజ్యోతి: కార్మిక, కర్షకుల హక్కులను కాలరాస్తూ అంబానీ,ఆదాని లాంటి కార్పొరేట్ శక్తుల కొమ్ము కాయడం కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గురువారం మండలంలోని నంది కంది. గొల్లగూడెం గ్రామాలలో ఉపాధి కూలీల లతో ఆయన మాట్లాడుతూ. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ కొత్తగా వి బి జి రామ్ జి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, పాత చట్టంలో కూలీలకు ఉన్నటువంటి హక్కులన్నీ కాలరాస్తూ కొత్త చట్టాన్ని రూపొందించారని,పాత చట్టం ప్రకారమే ఉపాధి హామీ పనులను కొనసాగించాలని అన్నారు. ఉపాధి హామీ సక్రమంగా నడవాలంటే మూడున్నర లక్షల కోట్లు బడ్జెట్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వం 95 వేల కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారని దీంట్లో పాత బకాయిలకే 10% పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కిట్లు టెంట్లు మంచినీళ్ల పని ప్రదేశంలో పెట్టకుండా కూలీలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 90% నిధుల్ని కేటాయించకుండా 60% నిధులే ఇస్తామనడం సిగ్గుచేటని అన్నారు. కార్మికుల హక్కులను తొలగించి కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలు తయారు చేస్తుంది అన్నారు. . రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీని కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకొని రైతులకు, పేదలకు ఉచిత విద్యుత్తు ఇవ్వకుండా సబ్సిడీలు ఎత్తివేయాలని విద్యుత్ సవరణ చట్టం తేవడం సమంజసం కాదని అన్నారు. తెలంగాణలో విత్తనాలు ఉత్పత్తి చేసి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నారని, విత్తన చట్టాన్ని తీసుకొచ్చి తెలంగాణ రైతులపై భారాలు మోపడం మానుకోవాలని. కార్మిక, కర్షకుల హక్కులపై కుట్ర చేస్తే అందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారునికి 15000 చెక్కు అందజేత

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి చంద్రశేఖర్ రెడ్డి.**



కల్హేర్. 5.మార్చి. టప్రజా జ్యోతి.: సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం లోని ఖానాపూర్ (కే) గ్రామానికి చెందిన శాంతాపురం చంద్రకళ శంకర్కు లబ్ధిదారనికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైనా రూ.15 వేలు చెక్కును రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఖేడ్లోని ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. పేదల ఆసుపత్రి వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధి ఎంతో దోహదపడుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అత్యున్నత సహాయ ముఖ్యమంత్రి నిధి నుంచి లబ్ధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇది కేవలం ప్రజల ప్రభుత్వమని ప్రజల కొరకు పనిచేస్తుందని ఆయన తెలిపారు. మాసాన్ పల్లి గ్రామ నికి చెందిన.కృష్ణ ముదిరాజ్ స్థానిక నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో మహేంద్ర ట్రాక్టర్స్..

**సదాశివపేట మార్చి 5 ప్రజాజ్యోతి:** జహీరాబాద్‌లో 800 పైగా ఉద్యోగాలు -- ఐటీఐ, డిప్లమా, ఇంటర్ అభ్యర్థులకు భారీ అవకాశం. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (ఐఱఱఱ ) ఆధ్వర్యంలో, రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ మహేంద్రా ఉ మహేంద్రా ట్రాక్టర్స్ , భారీ స్థాయి నియామకాలను చేపట్టింది. జహీరాబాద్‌లోని తయారీ యూనిట్‌లో మొత్తం 800 పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ నియామకాలు ప్రత్యేకంగా ఇంటర్మీడియట్, ఐటీఐ మరియు డిప్లమా అర్హత కలిగిన అభ్యర్థులకు లభించనున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య, జి ఏం డి ఐ సి తుల్జానాయక్ , మహేంద్రా ఉ మహేంద్రా ట్రాక్టర్స్ సంస్థ ప్రతినిధులతో కలిసి రిక్రూట్మెంట్ 2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ … ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో మరిన్ని ఉద్యోగాలు సృష్టించేందుకుఈ నియామకాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని యువతకు ఇది ఎంతో మంచి అవకాశంఅని, నిరుద్యోగ యువత తప్పక వినియోగించుకోవాలని ఆమె సూచించారు.జహీరాబాద్‌లోని మహేంద్ర ట్రాక్టర్స్ తయారీ యూనిట్ ఇటీవల ఉత్పత్తి విస్తరణలో భాగంగావివిధ విభాగాల్లో సిబ్బందిని నియమకాపు ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది . ముఖ్యంగా ఐటీఐ ట్రేడ్స్, మెషినింగ్, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, వెల్డర్ వంటి సాంకేతిక విభాగాల్లో అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా డిప్లమా మరియు ఇంటర్మీడియట్ అభ్యర్థులకు క్వాలిటీ, లైన్ సపోర్ట్ వంటి విభాగాల్లో ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ సందర్భముగా జి ఏం డి ఐ సి తుల్జానాయక్ మాట్లాడుతూ … స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని, అభ్యర్థులు నేరుగా అధికారికంగా అందించిన పోర్టల్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా మాత్రమే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నియామకాలు పూర్తిగా పారదర్శకంగా జరుగుతాయని తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ పోస్టర్‌లో అందించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగలరు. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు ఈ ప్రక్రియ సులభమే. అభ్యర్థులు తమ విద్యార్హతలు, వ్యక్తిగత వివరాలను నమోదు చేసిన వెంటనే, వారికి ఇంటర్వ్యూకు సంబంధించిన సమాచారం పంపబడుతుంది. మహేంద్రా ఉ మహేంద్రా ట్రాక్టర్స్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ … ఉద్యోగాలను కోరుకునే యువతకు ఇది అత్యంత అనుకూల అని అన్నారు . తయారీ పరిశ్రమలో కెరీర్ నిర్మించాలనుకునే వారికి మహేంద్ర ట్రాక్టర్స్ వంటి ప్రముఖ సంస్థలో పనిచేయడం మంచి అవకాశం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో కె మహేంద్ర ఉ మహేంద్ర సంస్థ యాస్పిన్ హెచ్ఆర్ మేనేజర్,పి. వంశీధర్ రెడ్డి అదనపు కార్పొరేట్ రిలేషన్స్ డైరెక్టర్, ఐఱఱఱ హైదరాబాద్ శివ కృష్ణ – – వైఎస్కే ఇన్ఫోటెక్, హైదరాబాద్, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీకి బ్రేక్.. అక్రమార్కులకు 'షాక్'...

**- 'ప్రజాజ్యోతి' కథనానికి కదిలిన యంత్రాంగం.. క్షేత్రస్థాయిలో 'ఏఈఈల' తనిఖీ**

**- అక్రమంగా తరలిస్తే వాహనాల జప్తు.. క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరిక**




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
05 Mar 2026 - Page 2

**కాళేశ్వరం మట్టికి కన్నం.. కబళిస్తున్న మాఫియా**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** మండలంలో మట్టి మాఫియా ఆగడాలు పరాకాష్టకు చేరాయి. రెడ్డిపల్లి, మంతూరు సరిహద్దుల్లోని కాళేశ్వరం ప్రాంతాన్ని అక్రమార్కులు తమ సొంత ఆస్తిగా భావిస్తూ అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. పర్యావరణ చట్టాలను తుంగలో తొక్కి జేసీబీల సహాయంతో మట్టి కొండలను కబళిస్తూ, టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ కాసుల కక్కుర్తిలో మునిగిపోయారు. **పట్టపగలే పంజా..**ఈ అక్రమ రవాణా దొంగచాటుగా ఏమీ జరగడం లేదు. సాక్షాత్తూ నర్సాపూర్ ప్రధాన కూడలి నుంచే భారీ టిప్పర్లు మట్టిని మోసుకెళ్తున్నాయి. ప్రతిరోజూ పదుల సంఖ్యలో వాహనాలు అధికారుల కళ్లముందే చక్కర్లు కొడుతున్నా, ఏ ఒక్క అధికారి ప్రశ్నించకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. **నిఘా నిద్ర.. మాఫియా భద్ర:**అక్రమార్కులకు కాళేశ్వరం ఒక అక్షయపాత్రలా మారింది. రాత్రింబవళ్లు తేడా లేకుండా సాగుతున్న ఈ దందాపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మా కళ్లముందే సంపద కొల్లగొట్టబడుతుంటే.. రక్షణ కల్పించాల్సిన యంత్రాంగం నిద్రపోతోందా? లేక మాఫియాతో చేతులు కలిపిందా?" అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొనకపోతే, కాళేశ్వరం ప్రాంతం కేవలం మ్యాపులకే పరిమితమయ్యే ప్రమాదం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** కాళేశ్వరం మట్టిని అక్షయపాత్రలా మార్చుకుని అడ్డగోలుగా దోచుకుంటున్న అక్రమార్కుల గుండెల్లో అధికారులు రైళ్లు పరిగెత్తించారు. "కాళేశ్వరం.. "కాళేశ్వరం మట్టికి కన్నం.. కబళిస్తున్న మాఫియా" శీర్షికన 'ప్రజాజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగంలో స్పందించింది. సాక్షాత్తూ నర్సాపూర్ ప్రధాన కూడలి నుంచే టిప్పర్లు యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకోని వైనంపై వెల్లువెత్తిన విమర్శలతో అధికారులు రంగంలోకి దిగారు. పత్రికా కథనంపై తక్షణమే స్పందించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ అధికారులు ఏఈఈ సుజాత రాణి, ఏఈఈ కీర్తన, సూపర్వైజర్ రాంపర్వీన్ గురువారం మట్టి తవ్వకాలు జరుగుతున్న రెడ్డిపల్లి, మంతురు, మహమ్మదాబాద్ సరిహద్దు ప్రాంతాలను సందర్శించారు. జేసీబీలతో భారీగా తవ్వేసిన గుంతలను అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న దారులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. **మట్టిని తరలిస్తే.. సీజ్ చేస్తాం:**అక్రమార్కులకు అధికారులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై ఎవరైనా ఎటువంటి అనుమతులు లేకుండా కాళేశ్వరం మట్టిని తరలిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అక్రమ రవాణాకు వినియోగించే వాహనాలను తక్షణమే జప్తు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఏ అవసరానికైనా, ఎటువంటి నిర్మాణ కార్యక్రమాలకు అనుమతి లేకుండా మట్టిని తరలించినా, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తేల్చి చెప్పారు. **నిఘా నీడలో కాళేశ్వరం:**అధికారుల ఆకస్మిక తనిఖీలతో మట్టి మాఫియా ఒక్కసారిగా అప్రమత్తమైంది. ఇప్పటివరకు అక్షయపాత్రలా మట్టిని తోడేసిన అక్రమార్కులు అధికారుల హెచ్చరికలతో వెనక్కి తగ్గారు. ఈ ప్రాంతంపై ఇక నుంచి నిరంతర నిఘా ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు కరాఖండిగా చెప్పారు.


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
05 Mar 2026 - Page 8

**కాళేశ్వరం.. కురిపిస్తుంది కాసుల వర్షం!**

- మట్టి' అక్రమార్కుల పాలు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండలంలో కాళేశ్వరం కాలువ, మట్టి మాఫియాకు అక్షయపాత్రలా మారి కాసుల వర్షం కురిపిస్తుంది. గతంలో కాలువ తవ్వకం కోసం తీసి కుప్పలుగా పోసిన మట్టిని, కాలువ భూముల్లోని ఇసుకను అక్రమార్కులు యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా రెడ్డిపల్లి, మంతూర్ గ్రామ శివార్లలో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

**చీకటి మాటున మాఫియా దోపిడీ**

అక్రమార్కులు రాత్రి మరియు తెల్లవారుజాము సమయాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని, ఇసుకను లోడ్ చేసి నర్సాపూర్ పొరుగున ఉన్న ఇతర ప్రాంతాలకు తరలిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నారు. గతంలో ప్రాజెక్టు పనులు వేగంగా జరిగిన సమయంలో నిఘా ఉండేదని, కానీ ప్రస్తుతం పనులు నిలిచిపోవడంతో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**నిఘా కరవాయే.. దోపిడీ షురువాయే!**

ప్రస్తుతం పనులు నిలిచిపోవడంతో అక్రమార్కులకు అడ్డే లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విలువైన ప్రభుత్వ సంపద కొల్లగొడుతున్నా సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే నిఘా ఏర్పాటు చేయాలని, దోపిడీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గాంధీ విగ్రహంపై దాడి

# తూప్రాన్‌లో ఆర్యవైశ్య సంఘం ఆగ్రహం

**దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరి శ్రీనివాస్ గుప్తా**






**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 5:**తూప్రాన్ పట్టణ పరిధిలోని తాతపాపన్‌పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహంపై జరిగిన దాడిని ఖండిస్తూ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీ విగ్రహంపై జరిగిన దాడిని పరిశీలించినప్పుడు పథకం ప్రకారం ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తమవుతోందని తెలిపారు.దాడికి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, మహాత్మా గాంధీ విగ్రహంపై దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్త, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్తా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు బుక్క అశోక్ గుప్తా, పల్లెర్ల బాలేష్ గుప్తా, పెద్దిగారి నగేష్ గుప్త, దేవత శ్రావణ్ కుమార్, బుక్క విజయ్ కుమార్, నేతి సాగర్, ఉప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**-సమన్వయంతో 99 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతం చేద్దాం**

**-చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు**

**-వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 05:** తెలంగాణ ప్రభుత్వం మార్చి 06. నుండిజూన్ 12 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టే 99 రోజుల యాక్షన్ ప్లాన్ పై మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కానుగు రాధిక భూపతి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ జి శ్రీనివాస్ రెడ్డి , మరియు వైస్ చైర్ పర్సన్ దొంతి నరేష్ గౌడ్ సమక్షంలో కౌన్సిలర్ల తో మరియు మున్సిపల్ సిబ్బంది తో కలిసి నిర్వహించిన సమావేశం లో క్లుప్తంగా చర్చించినట్టు తెలిపారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మున్సిపాలిటీ నుండి చేపట్టవలసిన వివిధ శానిటేషన్ పనులను ప్రభుత్వము వారు జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం చేపట్టుట గురించి చర్చించడం జరిగిందన్నారు .ఈ సమావేశంలో చైర్పర్సన్ శ్రీమతి కానుగు రాధిక భూపతి రాజు , కమిషనర్ జి శ్రీనివాస్ రెడ్డి , మరియు వైస్ చైర్ పర్సన్ దొంతి నరేష్ గౌడ్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో శానిటేషన్ నకు సంబంధించిన వివిధ పనులను పట్టణంలో అన్ని వార్డుల్లో అందరం కలిసి కట్టుగా విజయవంతం చేయాలని పేర్కొన్నారు . ఇట్టి విషయంలో స్పెషల్ డ్రైవ్ టీం ఏర్పరిచి శానిటేషన్ పనులను అన్ని వార్డులలో సంపూర్ణంగా నిర్వహించా లని మున్సిపల్ కమిషనర్ ని మరియు సిబ్బందిని చైర్పర్సన్ ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు, మున్సిపల్ కమిషనర్ , వైస్ చైర్ పర్సన్ , అన్ని వార్డుల కౌన్సిలర్లు లు , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపాలిటీ డిఈ , మేనేజర్ , సీనియర్ అసిస్టెంట్లు, ఐ /సి శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఆర్డీవో రామకృష్ణకు సన్మానం

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 05:**
నర్సాపూర్ నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ ని



శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా మర్యాదపూర్వకంగా ఆర్డీవో కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలు అలాగే మండలానికి సంబంధించిన పలు సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై ఆర్డీవో రామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ భూ సమస్యలు తదితర అంశాల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## మన్నాన్పల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**కొండాపూర్ ప్రజా జ్యోతి:**
మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 5 లక్షల రూపాయల నిధులతో గురువారం ఒకటో వార్డులో సిసి రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సి రామచంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్, మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మల్లేశం, వార్డు మెంబర్లు, బి రామచంద్రయ్య, బాలయ్య, రామా గౌడ్, బుచ్చయ్య, శేఖర్, నాగేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపాలిటీ నిధుల కోసం మంత్రిని కలిసిన కాంగ్రెస్ నేతలు

### తూప్రాన్ అభివృద్ధిపై ఇన్చార్జి మంత్రి వివేక్‌తో నేతల భేటీ

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 05:**
మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని ఆయన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో పాటు నాచారం దేవాలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ స్వప్న నాగరాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిట్టి మిల్లు అనిల్ కుమార్, జింక మల్లేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని నాయకులు మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి తూప్రాన్ పట్టణ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ భేటీలో తూప్రాన్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగినట్లు నాయకులు పేర్కొన్నారు.



## పట్టణ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యం

**-చైర్పర్సన్ రాధిక భూపతి రాజు**

**- సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా ప్రతినిధులు కీలక సమావేశం**

**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 05:**
మెదక్ పురపాలక సంఘంలో సురక్షిత తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు కొత్త చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్ స్పష్టం చేశారు..గురువారం (ఆటోమేటిక్ క్లోరినేషన్ & ఆన్లైన్ మానిటరింగ్) సంస్థకు చెందిన సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా ప్రతినిధులు మెదక్ మున్సిపాలిటీని సందర్శించారు. సింగపూర్ లెనిన్ ఫౌండేషన్ సహకారంతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీటి సదుపాయాలను మెరుగుపరచడానికి ఈ వ్యవస్థ పనిచేస్తుందని వారు తెలిపారు. పట్టణంలోని ప్రజలకు సరఫరా చేసే మంచినీరు నిల్వ ఉండే ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాంకుల్లో స్వయంచాలక క్లోరినేషన్ ద్వారా నీటిని శుద్ధి చేయడంలో ఈ విధానం ప్రత్యేకతగా పేర్కొన్నారు. అలాగే రెసిడ్యువల్ క్లోరిన్, టిడిఎస్, పీహెచ్, ఉష్ణోగ్రత వంటి నీటి నాణ్యత ప్రమాణాలను రియల్ టైమ్లో పర్యవేక్షించే సదుపాయం కూడా ఈ వ్యవస్థలో ఉంటుందని వివరించారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్పర్సన్



కానుగు రాధిక భూపతి రాజుతో ప్రతినిధులు సమావేశమై చర్చించారు. పట్టణ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే తమ లక్ష్యమని చైర్పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేసే ‘‘జాజావీ సంస్థకు మెదక్ మున్సిపాలిటీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 20 వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ మన్సూర్ అహ్మద్, మున్సిపల్ డిప్యూటీ ఈఈ ఏ.ఆర్ మహేష్, నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బగలాముఖి దేవి శక్తి పీఠాన్ని దర్శించిన అదనపు ఎస్పీ ఎస్. మహేందర్





**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 05:**
మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ గురువారం శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భక్తుల పూజలు అందుకుంటున్న శ్రీ బగలాముఖి దేవి శక్తి పీఠాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు శాంతి, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించడంలో ఈజీఎస్ అధికారుల నిర్లక్ష్యం

**- షెడ్లు నిర్మించి ఏడాది గడుస్తున్న చెల్లించని బిల్లు - పొంతనలేని సమాధానం ఇస్తున్న టీఏ**

**అల్లాదుర్గం మార్చి 05 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. ఉపాధి హామీలో నిర్మించుకున్న పశువుల షెడ్లకు బిల్లులు ఇవ్వకుండా ఈజీఎస్ టిఏ సంబంధిత అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ గ్రామ పంచాయతీకి చెందిన ముక్కెర శ్రీనివాసరెడ్డి తో పాటు ముక్కెర నర్సారెడ్డి, ముక్కెర పద్మ, ముక్కెర నారాయణ రెడ్డి ,తదితర రైతులకు ఉపాధి హామీ పథకం కింద పశువుల షెడ్లు మంజూరు అయ్యాయి . వీటి నిర్మాణానికి 78000 ప్రభుత్వం మంజూరు చేసింది. షెడ్లు నిర్మించి ఏడాది గడుస్తున్న సంబంధిత ఈజీ ఎస్ టి ఏ బిల్లులు ఇప్పించడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ను అడుగుతే నాకేం తెలియదని సమాధానం చెబుతు దాటా వేస్తున్నాడని వారు ఆరోపించారు. టి ఏ వచ్చి కొలతలు చేసి వెళ్ళాడని వీటి నిర్మాణాల కోసం పనిచేసిన కూలీలకు సైతం డబ్బులు చెల్లించడం జరిగిందని వారన్నారు. షెడ్ల నిర్మాణ బిల్లులు తొందరగా ఇవ్వాలంటే ఎంతో కొంత ముట్ట చెప్పాలని టి ఏ అడిగారని పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వకపోవడంతో తమపై కక్ష కట్టి షెడ్ల బిల్లులు చెల్లించడంలో టీ ఎ జాప్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని టి ఏ ను మరోసారి వెళ్లి ప్రశ్నిస్తే మీకు షెడ్లు మంజూరు కాలేదని, పంచాయతీ తీర్మానం లేదని,పొంతనలేని సమాధానం చెబుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు షెడ్లు మంజూరు కాకపోతే కూలి డబ్బుల ఎందుకు చెల్లించారని, వారి పేర్ల మీద బాండు పేపర్లు ఇస్తే బిల్లులు చేస్తామంటే బాండు పేపర్లు కూడా ఇచ్చామని, టి ఏ వచ్చి నిర్మించిన షెడ్లకు కొలతలు ఎందుకు తీసుకున్నారని






ప్రశ్నించారు. వీటి పై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధిత రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# గడపగడపకు వైద్యం రెండు మండలాలలో మోహన్ నాయక్ కార్యక్రమం

**రామాయంపేట ప్రజా జ్యోతి:**

ప్రముఖ సంఘ సేవకుడు ఉచిత వైద్య నిపుణుడు డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో త్వరలో గడపగడపకు వైద్యం అనే కార్యక్రమం చేపట్టనున్నట్లు గురువారం సీనియర్ నాయకుడు షరాఫ్ యాదగిరి ఇంట్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతకుముందు తాను ప్రతి ఊరిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి రోగులకు ప్రజలకు సేవలు అందించాలని అన్నాడు. అదేవిధంగా రెండు మండలాలలో 32 గ్రామాల్లో గత రెండు నెలలుగా ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి వారికి వైద్యం అందించాలని ఆయన తెలిపారు,, నేను కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నాను కాబట్టి అధినాయకుడైన ఎమ్మెల్యే రోహిత్ రావు మరియు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుల సలహాలతో గడపగడపకు వైద్యం ఇంటింటికి వెళ్లి రోగులను పరీక్షించి వారికి కావాల్సిన మందులు వైద్యం నిర్వహిస్తానని తెలిపారు,, అవసరమైన ప్రతి రోగికి తాను చికిత్స నిర్వహిస్తానని ఆయన విలేకరులతో తెలిపారు ఈ కార్యక్రమం త్వరలో నిర్వహిస్తున్నట్లు అందుకే ఈ సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు, ఏడో వార్డ్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ రామాయంపేట పట్టణంలో



కూడా అలాగే మున్సిపల్ పరిధిలో వైద్య సేవలు నిర్వహించడానికి తాము సహకరిస్తామని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ ఈ సౌకర్యం కల్పించడానికి మున్సిపాలిటీ నుండి కౌన్సిలర్ అంతా ఏకమై సహకరిస్తామని హామీ ఇచ్చారు మాజీ కౌన్సిలర్ దేమీ యాదగిరి ఇసుక ప్రకాష్ రామాయంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల స్వామి ఫ్లోవెల్ కిష్టారెడ్డి అబ్రమైన గంగరాములు తదితరులు పాల్గొన్నారు

# విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక హోమాలు,పూజలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 05:**
విశ్వగురు శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ వారి 82వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక హోమాలు,అభిషేకాలు, అర్చనలు,హారతులు నిర్వహించారు. ఉదయం షిరిడి సాయి కాకడ ఆరతితో కార్యక్రమాలు ప్రారంభమై,అనంతరం గురుపరంపర దేవతామూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. అలాగే విశ్వ గురువుల పాదుకాభిషేకం, అష్టోత్తర అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమం అనంతరం స్వామీజీకి మరియు పరమ గురువులకు విశేష హారతి సమర్పించారు. అనంతరం భక్తులకు మధురమైన ప్రసాదం మరియు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ ఆశీస్సులతో సమాజంలో శాంతి,సౌఖ్యాలు నెలకొనాలని కోరుకుంటూ భక్తులందరూ గురుదేవుల అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై గురుదేవుల ఆశీస్సులు పొందారు. "సర్వేజనా సుఖినోభవంతు... లోకాసమస్తా సుఖినోభవంతు... అవధూత చింతన శ్రీ గురుదేవ దత్త... ఓం శ్రీ సాయిరాం గురుదేవ దత్త" అంటూ కార్యక్రమం ముగిసింది.



# విద్యతో పాటు సంగీతం - పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ప్రారంభం

## ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య







**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 5 :**
వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి సంగీత వాయిద్యాల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు తబల, డోలాక్, హార్మోనియం, వైయోలిన్ వంటి సంగీతవాయిద్యాలలోప్రత్యేక శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సార్ మాట్లాడుతూ సంగీతం మనసుకు ప్రశాంతతను అందించడమే కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంచుతుందని తెలిపారు. అలాగే సంగీత వాయిద్యాలు వాయించడం ద్వారా మనసు–శరీరాల మధ్య సమన్వయం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సంగీత శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు అమూల్యమైన అవకాశమని పేర్కొన్నారు. ఈ సంగీత శిక్షణ తరగతులను నిర్వహించడానికి సంగీత విద్వాంసుడు నవీందర్ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు శిక్షణఅందించారని,ఈతరగతులుపాఠశాలలోరోజువారీగానిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు జయసుధ, చార్లెస్, శ్రీనివాస్, ఖదీర్, పద్మజ, సునీత, రాము, వెంకట్ రెడ్డి, నవనీత, వాణిశ్రీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# అల్లాడి వీరేశంకు " దాన విశారద "బిరుదు

## - ప్రకటించిన రంభపురి జగద్గురు

## - అందించిన ఠాధిపతులు



**జహీరాబాద్, మార్చ్ 05(ప్రజా జ్యోతి న్యూస్):**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ ప్రముఖ వ్యాపారవేత, దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గుప్త కు భక్తి సేవలను గుర్తించి కర్ణాటక రంభపురి వీర సింహాసన మహాసమస్థాన పీఠం జగద్గురు. శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న రేణుకా వీరసోమేశ్వర శివాచార్య స్వామీజీ దాన విశారద అనే బిరుదును ప్రకటించారు. వారి తరపున తడోల్ ఆశ్రమ పీఠాధిపతి రాజేశ్వర శివాచార్య స్వామీజీ, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి వైరాగ్య శిఖామని అవధూత గిరి మహరాజ్, సిద్దేశ్వరానందగిరి పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు."దాన విశారద" అనే బిరుదును ధార్మిక, విద్యా వైద్యం, ఆశ్రమాలు, దేవాలయాలు, విద్యా సంస్థల నిర్మాణం పేదలకు సహాయం చేసే వారిని గుర్తించి ఈ బిరుదులు ఇస్తారని జగద్గురు పీఠం వారి తరుపున రాజేశ్వర శివాచార స్వామీజీ తెలిపారు. కార్యక్రమంలో , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

## -జాజుల సరితకు 36 వేల చెక్కు పంపిణి

## -నాయకులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 05 :** పైతర గ్రామానికి చెందిన జాజుల సరిత ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అధిక ఖర్చులు అయిన నేపథ్యంలో, నిరుపేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్ ) నుండి మంజూరైన 36 వేల ఆర్థిక సహాయ చెక్కును నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ నాయకుడు ఏల్లుగారి శ్రీనివాసరెడ్డి అందజేశారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. ఆసుపత్రి ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి భూమేష్, వార్డు సభ్యులు దండం నవనీత సురేష్, మిద్దె లక్ష్మీనారాయణ, బట్ట స్వామి, ఆకుల కార్తీకరాజు, సొంగ గణేష్, చిప్ప రాములు, దూదేకుల ఇబ్రహీం, కుమ్మరి శివకుమార్, లబ్ధిదారు భర్త జాజుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లకు మోక్షమెప్పుడో..?

-చేయూత పథకం కింద పెంచుతామని మంత్రి హామీ

- అర్హుల జాబితాను సిద్ధం చేసిన యంత్రాంగం

- గత ఆగస్టు 1వ తేదీ నుంచే ఇస్తామని ప్రకటన

- ఆరు నెలలైనా ముందుకు సాగని ప్రక్రియ



**మెదక్, మార్చి 5 :**

రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే చేయూత పథకం కింద పింఛన్లను పెంచబోతున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరు నెలల క్రితం ప్రకటించారు. ఈ మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖలపై మంత్రి నిర్వహించిన సమీక్షలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్ల జారీకి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. అయితే ఆరు నెలల గడుస్తున్నా కొత్త పింఛన్లు మంజూరు కాకపోవడంతో ఎప్పుడెప్పుడు అందజేస్తారోనని లబ్ధిదారులు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత వివిధ రకాల పథకాల కోసం స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగానే పింఛన్‌దారుల నివేదికను అధికారులు ప్రభుత్వానికి అందజేశారు. ఆయా దరఖాస్తులతోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న పింఛన్ లిస్టు కూడా పరిగణలోనికి తీసుకోవడం ద్వారా అర్హుల జాబితా తయారు చేయాలనే ఆదేశాలు వెలువడ్డాయి. రాష్ట్రంలో ప్రస్తుతం చేనేత, పైలేరియా రోగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, ఎయిడ్స్ రోగులు, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్రంలో పింఛన్లు అందజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆసరా పథకం కింద 2,016 రూపాయలు, దివ్యాంగులకు 3,016 రూపాయలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేయూత పథకం ద్వారా దివ్యాంగులకు ఆరు వేల రూపాయలు, ఇతరులకు నాలుగు వేల రూపాయలు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.

## అంబరాన్నంటిన సంబరాలు

**'వేం 'ను రాజ్యసభ సభ్యునిగా ఖరారు పట్ల హర్ష వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..**



**కేసముద్రం,మార్చి 05 (ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులుగా ఉన్న వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజ్యసభ సభ్యునిగా ఖరారు చేయడం పట్ల కేసముద్రం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పటాసులు కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం ప్రజల పక్షాన అందుబాటులో ఉంటున్న విదేయుడికి పట్టం కట్టిన కాంగ్రెస్ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు హోదా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ సర్పంచ్ కీర్తన ప్రభాకర్

**-ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్**



**జహీరాబాద్, మార్చ్ 05(ప్రజా జ్యోతి న్యూస్):** ఝరాసంగం మండలం కప్పాడ్ గ్రామంలో గురువారం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఘనంగా భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కీర్తన ప్రభాకర్, ఉప సర్పంచ్ బీరదర్ లక్ష్మి సురేష్ భూమి పూజా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ హన్మంత్ రావు పాటిల్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మహిళా సంఘాల సభ్యులు తమ సమా వేశాలను, ఇతర కార్యకలాపాలను సొంత భవనంలో నిర్వహించుకోవడం వల్ల వారి ఆర్థిక, సామాజిక సాధికారత మరింత మెరుగుపడుతుంది. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉంది, ఈ భవనం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే, జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేతకి డైరెక్టర్ మల్లప్ప పాటిల్,మాజీ సర్పంచ్ నందప్ప పటేల్, కాంగ్రెస్ నాయకులు సంగ్రామ్ పటేల్ వేణుగోపాల్, దప్పుర్ సంగమేష్,శ్రీకాంత్ రెడ్డి,మారుతి రావు పాటిల్, రాజు స్వామి సుభాష్ బసవరాజ్ పటేల్ సయ్యద్ షకీల్ నావజ్ రెడ్డి, రాఘువేందర్ గోపాల్, సంఘ మేశ్వర్ వార్డు సభ్యులు మొల్ల మౌలానా మంగలి సుధాకర్, మ్యాతరి మహేష్ గ్రామ సంఘం అధ్యక్షురాలు బి.అనిత కార్యదర్శి సూకన్య,వి ఓ ఏ ఖాజా, రాజు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లచర్ల గ్రామ సెంటర్‌లో రెండు సంవత్సరాలుగా వృథాగా పోతున్న తాగునీరు



**దోర్నకల్ మార్చి 5 ప్రజా జ్యోతి:-** మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామ సెంటర్‌లో మిషన్ భగీరథ ప్రధాన పైపులో ఏర్పడిన లీకేజ్ కారణంగా పెద్దఎత్తున తాగునీరు వృథాగా పోతున్నాయి... గత రెండు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లీకేజీ వల్ల నిరంతరం రోడ్డుపై నీరు నిల్వ ఉండడంతో ఖమ్మం -- మహబూబాబాద్ జిల్లాలను కలిపే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిన్నది. రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో ప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు...గ్రామ సెంటర్‌లోనే ఈ పరిస్థితి నెలకొనడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మిషన్ భగీరథ అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు వెంటనే స్పందించి లీకేజీని మరమ్మతు చేసి, రహదారిని పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు...ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారా లేదా అనేది వేచిచూడాలి.

## టిఆర్పీ పార్టీలో చేరికలు రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి. జిల్లా అధ్యక్షుడు ఉడుగుల ఐలేష్ యాదవ్



**దంతాలపల్లి. (ప్రజా జ్యోతి) మార్చి.5:** నరసింహుల పేట దంతాలపల్లి. మండలాల నుంచి. తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి గురువారం మహబూబాబాద్ జిల్లా టిఆర్పి అధ్యక్షులు ఉడుగుల ఐలేష్ యాదవ్. అధ్యక్షతన పలువురు. పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం దంతాలపల్లి మండలం అధ్యక్షుడిగా. కొండ వెంకన్న యాదవ్. ప్రధాన కార్యదర్శిగా. పులిగుజ్జు రామ్మూర్తి ముదిరాజ్ నర్సింహులపేట మండలా అధ్యక్షుడిగా. ఐల సాయికుమార్. ప్రధాన కార్యదర్శిగా కొండ వెంకన్న నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, అధికారం, మన వాటా అనే నినాదంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆదేశాల మేరకు పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని. తెలుపుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న బీసీ నినాదంతో బీసీల పట్ల జరుగుతున్న అన్యాయాలపై వారు చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై చాలామంది పార్టీలో చేరటానికి ముందుకు వస్తున్నారని అన్నారు.అలాగే జిల్లాలో గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ,ప్రజల పక్షాన నిలబడుతూ, ప్రభుత్వాలు చేస్తున్న అవినీతిపై పోరాడుతామనీ,అదేవిధంగా రాబోయే రోజుల్లో మహబూబాబాద్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికారపార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తామని, రాబోయే మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో మెజారిటీ ఎస్సీ, ఎస్టీ, బీసీలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి బరిలో నిలబెడతామని, వారి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కష్టపడి జిల్లాలోని అత్యధిక సీట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ గెలిచే విధంగా కార్యాచరణ చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పా ర్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బండి సంతోష్ గౌడ్, నరసింహుల పేట మండల యూత్ అధ్యక్షులు విజయ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.